అక్షర దర్బార్
Voice of the people
www.aksharadarbar.com

శనివారం 20, జూన్ 2026 | సంపుటి :03 | సంచిక :129 | పేజీలు :05 | వెల ₹5



# 40 ఏళ్ల సీనియారిటీ ఇదేనా?

- రేవూరిపై రాకేష్ రావు విమర్శలు
- మహిళల అభ్యున్నతికి చేస్తున్న సేవలను విమర్శించడం సరికాదు

03

# కలెక్టర్ గారు కనికరించండి

- సెర్ప్ అధికారుల అవినీతిని అరికట్టండి!
- మహిళా సమాఖ్య గ్రూపులలో వేధింపులపై సభ్యురాళ్ల ఆవేదన
- రుణాల కోసం నిరీక్షణ.. ప్రైవేట్ ఫైనాన్స్‌ల బాటలో మహిళలు

02

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల్లో సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి కొందరు సిబ్బంది తీరుతో మహిళా సంఘాల సభ్యురాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా కొంతమంది సీఏలు, సీసీల వ్యవహార శైలి ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్





# ఎవడబ్బ సొమ్ము

## ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే చల్లాపై ఎమ్మెల్యే రేవూరి ఘాటు విమర్శలు

- బీఆర్ఎస్ పాలనలో పోచంపల్లి రూ.వేల కోట్లు సంపాదించారని ఆరోపణ
- ఆయన ఫామ్ హౌస్‌లో అసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నాయని ఫైర్
- బంగారం కోసం చల్లా కౌకొండ గుట్టల్లో తవ్వకాలు జరిపారని మండిపాటు
- అదే మట్టితో రోడ్డు పోసి ప్రభుత్వ బిల్లులు తీసుకున్నారని నిప్పులు
- అక్కడే అతి తక్కువ ధరతో భూములను కొని రైతులను మోసం చేశారని ఆరోపణ
- దరిద్రపు పనులు చేస్తూ శ్రీరంగనీతులు చెబుతున్నారని విమర్శ
- పాపాలు కడుక్కోవడానికే కుట్టు మిషన్ల పంపిణీ అని ధ్వజం

02

పరకాల నియోజకవర్గంలో గత పాలకుల అవినీతి, అక్రమాలు, అరాచకాలు హద్దులు దాటాయని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల చర్యలు అత్యంత దరిద్రంగా ఉన్నాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలో పర్యటించిన ఆయన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నైతికత లేదని, విలువలు లేవని, బీఆర్ఎస్ పాలనలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వారిది రౌడీయిజం మెంటాలిటీ అని, బీఆర్ఎస్ పాలనలో దౌర్జన్యంగా వ్యవహరించారని, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు. వారి దౌర్జన్యాలను నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రధానంగా వారి కుట్టు మిషన్ల పంపిణీపై ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పాలనలో రూ.వేల కోట్లు సంపాదించారని, ఆయన ఫామ్ హౌస్ లో పేకాట, బ్రోతల్, గంజాయి నడుస్తాయని, అటువంటి దరిద్రపు పనులు చేస్తూ, మళ్లీ ఇక్కడికి వచ్చి శ్రీరంగ నీతులు చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. – అక్షరదర్బార్, పరకాల

# ప్రతి శనివారం సాంస్కృతిక వైభవం



తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని హరిత హోటళ్లు, ప్రధాన పర్యాటక కేంద్రాల్లో ప్రతి వారాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఈనెల 20 శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు తెలంగాణ జానపద కళారూపమైన చిందు యక్షగానం ప్రదర్శించబడనుంది. పర్యాటక ప్రాంతాలను సందర్శించే పర్యాటకులతో పాటు హరిత హోటల్‌లో బస చేసే అతిథులు, స్థానిక ప్రజలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళారూపాలను పరిచయం చేస్తూ ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగించేలా ఈ కార్యక్రమాలు రూపొందించామని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం శివాజీ, హరిత కాకతీయ హోటల్ మేనేజర్ అశోక్, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ తెలిపారు. ప్రతి శనివారం హరిత కాకతీయ హోటల్‌లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నందున ప్రజలు, కళాభిమానులు, పర్యాటకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. - అక్షరదర్బార్, హనుమకొండ



# కలెక్టర్ గారు కనికరించండి!

- సెర్ప్ అధికారుల అవినీతిని అరికట్టండి..!
- మహిళా సమాఖ్య గ్రూపులలో వేధింపులపై సభ్యురాళ్ల ఆవేదన
- రుణాల కోసం నిరీక్షణ.. ప్రైవేట్ ఫైనాన్స్‌ల బాటలో మహిళలు

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల్లో సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి కొందరు సిబ్బంది తీరుతో మహిళా సంఘాల సభ్యురాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా కొంతమంది సీఏలు, సీసీల వ్యవహార శైలి ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రూపులో ఒక సభ్యురాలు శ్రీనిధి చెల్లింపులు చేయలేదనే కారణంతో మరో సభ్యురాలికి రుణం నిరాకరిస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. అవసర సమయంలో సమాఖ్య ద్వారా రుణం అందకపోవడంతో అధిక వడ్డీలకు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటున్నారు. బ్యాంకు లింకేజీ రుణాల మంజూరులో పర్సంటేజీలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాగే వీఓ సమావేశాల పేరుతో సభ్యుల నుంచి వసూళ్లు జరుగుతున్నాయని, సమావేశాలకు హాజరుకాకున్నా కొంతమంది గ్రూప్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని మహిళలు చెబుతున్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన సిబ్బంది సమావేశాలు నిర్వహించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. రెండు సంవత్సరాలుగా సమగ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదని సభ్యురాళ్లు అంటున్నారు. అత్యవసర అవసరాల కోసం రుణాలు అందకపోవడంతో మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ఆధారపడాల్సి వస్తోందని, అధిక వడ్డీ భారం కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీఆర్‌డీఏ పీడీ, ఏసీబీ డీజీ తదితర అధికారులకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదులు పంపుతున్నట్లు తెలిపారు. ఆర్టీఐ ద్వారా కోరిన సమాచారాన్ని అందించలేదని ఆరోపిస్తూ రాష్ట్ర సమాచార కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు.


# ప్రతి శనివారం సాంస్కృతిక వైభవం



అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని హరిత హోటళ్లు, ప్రధాన పర్యాటక కేంద్రాల్లో ప్రతి వారాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఈనెల 20 శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు తెలంగాణ జానపద కళారూపమైన చిందు యక్షగానం ప్రదర్శించబడనుంది. పర్యాటక ప్రాంతాలను సందర్శించే పర్యాటకులతో పాటు హరిత హోటల్‌లో బస చేసే అతిథులు, స్థానిక ప్రజలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళారూపాలను పరిచయం చేస్తూ ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగించేలా ఈ కార్యక్రమాలు రూపొందించామని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం శివాజీ, హరిత కాకతీయ హోటల్ మేనేజర్ అశోక్, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ తెలిపారు. ప్రతి శనివారం హరిత కాకతీయ హోటల్‌లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నందున ప్రజలు, కళాభిమానులు, పర్యాటకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఎవడబ్బ సొమ్ము

- ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే చల్లాపై ఎమ్మెల్యే రేవూరి ఘాట్ విమర్శలు
- బీఆర్ఎస్ పాలనలో పోచంపల్లి రూ.వేల కోట్లు సంపాదించారని ఆరోపణ
- ఆయన ఫామ్ హౌస్ లో అసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నాయని ఫైర్
- బంగారం కోసం చల్లా కౌకొండ గుట్టల్లో తవ్వకాలు జరిపారని మండిపాటు
- -అదే మట్టితో రోడ్డు పోసి ప్రభుత్వ బిల్లులు తీసుకున్నారని నిప్పులు
- -అక్కడే అతి తక్కువ ధరతో భూములను కొని రైతులను మోసం చేశారని ఆరోపణ
- -దరిద్రపు పనులు చేస్తూ శ్రీరంగనీతులు చెబుతున్నారని విమర్శ
- -పాపాలు కడుక్కోవడానికే కుట్టు మిషన్ల పంపిణీ అని ధ్వజం




అక్షరదర్బార్, పరకాల: పరకాల నియోజకవర్గంలో గత పాలకుల అవినీతి, అక్రమాలు, అరాచకాలు హద్దులు దాటాయని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల చర్యలు అత్యంత దరిద్రంగా ఉన్నాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలో పర్యటించిన ఆయన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నైతికత లేదని, విలువలు లేవని, బీఆర్ఎస్ పాలనలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వారిది రౌడీయిజం మెంటాలిటీ అని, బీఆర్ఎస్ పాలనలో దౌర్జన్యంగా వ్యవహరించారని, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు. వారి దౌర్జన్యాలను నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రధానంగా వారి కుట్టు మిషన్ల పంపిణీపై ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పాలనలో రూ.వేల కోట్లు సంపాదించారని, ఆయన ఫామ్ హౌస్ లో పేకాట, బ్రోతల్, గంజాయి నడుస్తాయని, అటువంటి దరిద్రపు పనులు చేస్తూ, మళ్లీ ఇక్కడికి వచ్చి శ్రీరంగ నీతులు చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.

### బంగారం పేరుతో తవ్వకాలు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అక్రమాలు ప్రతీ ఒక్కరికీ తెలుసని, అమాయక రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని కౌకొండ గుట్టల వద్ద ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.మూడు లక్షల చొప్పున భూములను కొని పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదే భూములను నేడు ఎకరానికి రూ.20 లక్షలు, రూ.30 లక్షల చొప్పున అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని విరుచుకపడ్డారు. అంతేకాదు కౌకొండ గుట్టల్లో బంగారం దొరుకుతుందని ధర్మారెడ్డి తన వియ్యంకుడు, అల్లుడు కలిసి రాత్రి పూట దొంగల్లాగా అక్రమ తవ్వకాలు జరిపారని దుయ్యబట్టారు. అలా గుప్త నిధుల కోసం తవ్విన మట్టిని మళ్లీ రోడ్డు పనులకే వేసి ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. "ఒక ప్రజానాయకుడు చేయాల్సిన పనులేనా ఇవి? అని రేవూరి ప్రశ్నించారు. ఇలాంటి దరిద్రపు పనులు చేస్తూ తాము ఎంతో కష్టపడి సంపాదించిన పైసలతో కుట్టు మిషన్లు పంచుతున్నట్లు పెద్ద ఎత్తున బిల్డప్‌లు ఇస్తున్నారని చల్లా, పోచంపల్లిపై మండిపడ్డారు. అవన్నీ అక్రమంగా రైతులను దోచుకున్న సొమ్ముతో చేస్తున్న పాపాలు కడుక్కోవడానికే!" అని రేవూరి ఎద్దేవా చేశారు. దోచుకున్న డబ్బు ఎవడబ్బ సొమ్మని అన్నారు.

– రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన గత ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా దొంగ కేసులు, అట్రాసిటీ కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎలాంటి కక్షసాధింపులు లేకుండా, పూర్తి నిబద్ధత, నిజాయితీతో ప్రజాపాలన సాగిస్తున్నామన్నారు. ఒకవైపు గత పాలకులు చేసిన అక్రమాల వల్ల 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం నేడు 8 లక్షల 25 వేల కోట్ల అప్పుల పాలైందని, పుట్టబోయే ప్రతీ బిడ్డపై 5 నుండి 6 లక్షల అప్పు భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# గురుకులాలకు సొంత భవనాలను కేటాయించాలి


- ఏఐఎఫ్డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్




గీసుగొండ, అక్షర దర్బార్ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించి గురుకులాలకు సొంత భవనాలను కేటాయించాలనీ. ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం గీసుకొండ మండలం మచ్చాపురం గ్రామంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు గూడ సాయిరాం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు లేవని బిల్డింగ్, ఫర్నిచర్, మరుగుదొడ్లు, పూర్తిస్థాయిలో లేవని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేరని సాకుతో రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు, పేద విద్యార్థులకు విద్యా అందని ద్రాక్ష లాగా ఉందని అన్నారు. అలాగే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయక పేద మధ్యతరగతి , విద్యార్థులు కళాశాలలో చదువుకోలేని పరిస్థితి ఉందన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి అన్నారు, విద్యా వ్యాపారం కాకుండా ప్రభుత్వపరంగా కొనసాగించాలని ఉన్నారు , ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి చాలా దారుణంగా ఉందని కనీస సౌకర్యాలు లేవని సరిపడా అధ్యాపకులు లేక యూనివర్సిటీల పరిస్థితి దారుణంగా ఉందని వాటికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు, అలాగే గురుకులాలకు సొంత భవనాలు మౌలిక వసతులు సరిపడ టీచర్లను నియమించాలని ,మోడల్ స్కూల్ లలో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని అన్నారు , ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్ , జిల తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షరదర్బార్, పరకాల: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, జిల్లా నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సీనియారిటీ ఇదేనా?

- రేవూరిపై రాకేష్ రావు విమర్శలు
- మహిళల అభ్యున్నతికి చేస్తున్న సేవలను విమర్శించడం సరికాదు



అక్షరదర్బార్,పరకాల: రాజకీయాల్లో 40 ఏళ్ల సీనియారిటీ ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళల సంక్షేమ కార్యక్రమాలపై చేస్తున్న వ్యాఖ్యలు ఆయన రాజకీయ సంస్కారానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు విమర్శించారు. వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలపై రేవూరి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో పాటు కుట్టు మిషన్లను అందిస్తున్నారని తెలిపారు. మహిళల జీవనోపాధికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సింది పోయి విమర్శించడం బాధాకరమన్నారు.అధికారంలో ఉండి కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేని వారు, స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వారిపై విమర్శలు చేయడం తగదని అన్నారు. ప్రజల్లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని రాకేష్ రావు సూచించారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం గురువారం శుక్రవారాలలో వరుసగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ,డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ దేవేందర్, డెమో శ్రీదేవి తనిఖీలు చేపట్టారు జిల్లా కేంద్రంలోని కిరణ్ ,యోదా, మేద హాస్పిటల్ ,స్మార్ట్ కేర్ ,శ్రీ వెంకటేశ్వర , ప్రధాన్ ఆస్పత్రులలో తనిఖీలు నిర్వహించారు ఫైర్ ,పొల్యూషన్ బయోమెడికల్ వేస్ట్ ,సర్టిఫికెట్ ధరల పట్టిక మొదలగునవి తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 44 ఆసుపత్రులు రిజిస్టర్ అయి ఉన్నాయి అని తెలిపారు అన్ని ఆసుపత్రులలో విధిగా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఎమ్మెల్యే జీఎస్సార్



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్య మని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకులు రాహూల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో దేశ ప్రధానిగా సేవలందించాలని ఆకాంక్షించారు.దేశంలో ఐఐటీలు,ట్రిబుల్ ఐటీలు,ప్రధాన ప్రాజెక్టులు,పారిశ్రామిక అభివృద్ధి వంటి అనేక కీలక కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలోనే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పేదలకు భూమి హక్కులు కల్పించడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, కార్మిక సంక్షేమ చట్టాలు తీసుకురావడం,జాతీయకృత బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అమలయ్యాయని పేర్కొన్నారు.అలాగే దేశ ప్రజల శ్రేయస్సు కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని,ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్,మున్సిపల్ చైర్మన్ బుర్రకొమురయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ , కాంగ్రెస్ పార్టీ నేతలు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు దిక్సూచి రాహుల్ గాంధీ

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి
- మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర దర్బార్ శాయంపేట : భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిక్సూచి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు.అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం చేశారని , యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రయంగా పదవిని వదులుకున్న త్యాగశీలి అని కొనియాడారు.దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కులగణన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని అన్నారు.సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, పత్తిపాక గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య నాయకులు బాసని రవి,జగన్, లాడే రాజ్ కుమార్, మారపెల్లి రాజేందర్, మసికే కుమార్, వడ్డేపల్లి శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఏడీఎంసీ నియామకం కుట్రలో కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

- నర్సంపేట మున్సిపాలిటీ బీజేపీ
- ఫ్లోర్ లీడర్ జూలూరి రోజా రాణి



నర్సంపేట, అక్షర దర్బార్ : నర్సంపేట మున్సిపాలిటీ ఏ డీ ఎం సి నియామకంలో జరిగిన కుట్రలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పారదర్శకంగా వ్యవహరించాలని నర్సంపేట మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజా రాణి డిమాండ్ చేశారు,శుక్రవారం ఆమె మాట్లాడుతూ నర్సంపేట మునిసిపాలిటీలో ఏ డీ ఎం సీ నియామకంపై నిన్న కమీషనర్ గారికి వినతిపత్రం ఇవ్వగానే, రేపు 20-06-2026 న "స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం అత్యవసర సమావేశం" ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని 28వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జూలూరి రోజా రాణి ఆరోపించారు. నిన్న మేము ప్రభుత్వ నిబంధనల ప్రకార నియామకం చేపట్టాలని లెటర్ ఇవ్వగానే 24 గంటలు గడవకముందే, రేపు 20వ తారీకున ఎమ్మెల్యే పేరు చెప్పి అత్యవసరంగా మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది? దేనికోసం ఈ హడావుడి? ఎవరి లబ్ది కోసం ఈ మీటింగ్ అని అధికారులు తెలుపాలన్నారు. ప్రభుత్వం నియమించిన ఏడీఎంసీ ని తొక్కిపెట్టి, అర్హత లేని వ్యక్తిని, సొంత మనిషిని అనౌన్స్ చేసి లబ్ది పొందడానికే ఈ హడావుడి మీటింగ్ అని .అన్నారు. ఎమ్మెల్యే ఆదేశం అని చెప్పిఆర్పీ లను బెదిరించి, హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామని భయపెట్టడం ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని, ప్రభుత్వాన్ని మోసం చేయడమేనని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవతో వెంకటేశ్వర్లపల్లికి రూ.10 లక్షల సీసీ రోడ్ల మంజూరు

- గ్రామ పంచాయతీ ప్రతిపాదనలకు ఆమోదం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి గ్రామస్థుల కృతజ్ఞతలు

అక్షర దర్బార్ నడికూడ: వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రతిపాదనలు పంపగా, వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున, గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రామానికి మరిన్ని అభివృద్ధి నిధులు మంజూరు చేసి ప్రజల అవసరాలను తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.